# రిపోర్టులు

## ఆదిలాబాద్‌లో కరువు

వానలు తక్కువ పడితేనే కరువు వస్తుంది అని ప్రభుత్వం అంచనా. సహజంగా సాధారణ ప్రజలు కూడా అంతేఅనుకుంటారు. ఈ అవగాహన ఆధారంగానే ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లోని 52 తాలుకాలను కరువువచ్చే అవకాశమున్న ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ జిల్లాలు. అనంతపురం, చిత్తూరు, కడప కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ.

కానీ ప్రభుత్వం గుర్తించిన ఈ ఏడు జిల్లాల్లోలేని అదిలాబాద్‌లో ఈ సంవత్సరం తీరని కరువు వచ్చింది. అదిలాబాద్‌లో గత సంవత్సరం వర్షపాతం కూడా సగటు వర్షపాతం కంటే తక్కువేమీ లేదు. అయినా కరువు వచ్చింది.

కనుక అదిలాబాద్ కరువుగురించి మాట్లాడాలంటే ముందుగా అసలు అక్కడకరువు ఎందుకొచ్చిందో తెలుసుకోవాలి. ఆదిలాబాద్ జిల్లా భౌగోళిక పరిస్థితి చాలా విలక్షణమైంది. దీర్ఘచతరస్రాకారంలో ఉండే ఈజిల్లా అంచుల్లో పల్లంగా, మధ్యభాగంచాలా ఎత్తుగా ఉంటుంది ఈ ఎత్తైనప్రాంతం కొండలు, లోయలతో ఎగుడుదిగుడుగా ఉంటుంది.

ఈ ఎత్తైన ప్రాంతంలో చెరువులు, కుంటలు అలలులేవు. బావులున్నాయి. కానీ వర్షాకాలంలోనే ఈ బావుల్లో నీరుంటుంది. ఎందుకంటే ప్రతి వర్షం బొట్టు వాగు, బర్రెలద్వారా క్రిందికి జారిపోతుంది. వర్షాకాలంలో వాననీరు, ఊటనీరు బావుల్లో వూరుతుంది. ఆ తర్వాత కాలంలో నీరు పూర్తిగా ఇంకిపోయి బావులు ఎండిపోతాయి.

ఇక్కడ ఎక్కువగా నల్లరేగడి నేలలు. నీటీ తేమను ఎక్కువగా నులుపుకొనే లక్షణం ఈ భూములకున్నది. వర్షాధారంతోనే పంటలు పండుతాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగా పత్తి, జొన్న పంటలు పండిస్తారు. అక్కడక్కడ వర్షాధారంతో పండే వరి పంటను పండిస్తారు.

ఈ ప్రాంతంలో ప్రధానంగా నివసించేది గోండులు, కోలాములు, లంబాడాలు తదితర ఆదివాసులు తెలంగాణ మైదాన ప్రాంతవాస్తవ్యులు గోదావరి ఉత్తరదిశగా ఆదిలాబాద్‌లో ప్రవేశించడంతో ఆదివాసులు కొంతలపైకి. ఛేరుకొన్నారు ఇక్కడకూడా నిజాం సర్కారు బంజరు పట్టీ, నాగలిపట్టి, మేజపుల్లర (వివిధ రకాలైన సుంకం, శిస్తులు) విధించడంతో గోండులు కొమరం భీము నాయకత్వాన తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటు తర్వాత ఆదివాసుల హక్కులను గురించి వారికి భూమి పట్టాలివ్వడం జరిగింది. ఇప్పటికీ ఈ ప్రాంతాంలో ఇంకా పట్టాలు దొరకని వారు ఎందరో ఉన్నారు. వారిలో కొందరు పోడు కొట్టి భూమి సంపాదించుకోగా, మరికొందరు బంజరు భూమి సాగు చేసుకొంటువ్నారు. ఇప్పుడిప్పుడే ఆదివాసులు ధున్నుకొంటున్న భూములను సర్వేచేసి పట్టాలివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

ఆదివాసుల్లో 15ఎకరాలకు మించిన వారు చాలా తక్కువ. ఎక్కువ భాగం ఆదివాసులు పండించే పత్తిరకాలు జొన్నరకాలు స్థానికమైనవి. దిగుబడి చాల తక్కువ. పత్తి అమ్మగా వచ్చిన డబ్బుతో ఉప్పు, మిరపకాయ, బట్టలు వగైరా కొనుక్కొంటారు. జొన్నలు తిండికి వాడతారు. కొద్దిపాటి వ్యవసాయానికి కూడా ఆదివాసుల దగ్గర పెట్టుబడి ఉండదు. బ్యాంకులు రుణాలిచ్చినా, అవి ఆదివాసులకు అందుబాటులో లేవు. బ్యాంకులనుంచి రుణాలు పొందాలంటే భూమిపై పట్టాహక్కులుండాలి. చాలా మంది ఆదివాసులకు పట్టాలు లేవు. ఒకవేళ ఉన్నా రుణాలు పొందటానికి ఎన్నోఫారాలు నింపాలి. బ్యాంకు చుట్టూ చెప్పులరిగే టట్టు తిరగాలి. అంతాచేసినా సమయానికి డబ్బులు చేతికిరావు. అందుకే ఆదివాసులు షావుకారు వద్దకువెళతారు. షావుకార్లు వంద రూపాయలు అప్పు ఇస్తే ఆరు నెలల తర్వాత 150-200 రూపాయలు చెల్లించాలి. ఆదివాసులు పండిన పంటను షావుకార్లకు ఇస్తారు. వాళ్ళు ఏదో ఒకధరకట్టి అప్పు పోగా ఆదివాసులకు తిరిగి ఇచ్చేది తక్కువే.

ఈ నేపధ్యంలో ఆదివాసులను ఎక్కువగా ఆదుకొనేది అడవితల్లే. ఆటవిక ఉత్పత్తుల సేకరణ వలన వచ్చే ఆదాయం ఎంతో తోడ్పడుతుంది. ప్రధానంగా తునికి ఆకు,ఇప్పపువ్వు ఇచ్చే ఆదాయం ఆదివాసులకు చాలాముఖ్యమైంది.

గత సంవత్సరం జూలై నెలనుంచి అక్టోబర్ నెలవరకు ఆదిలాబాద్ జిల్లాఅంతటా విస్తృతంగా వానలు పడ్డాయి. ఎడ తెరిపి లేకుండా పడ్డ వానల వలన గడ్డి, కలుపుమొక్కలు ఏపుగా పెరిగాయి. పంటమొక్కలు నీరు ఎక్కువ కావడంతో మురిగిపోయాయి. ఫలితంగా రబ్బీ పంట పూర్తిగా నాశనమై పోయింది. నవంబర్ తర్వాత అసలు వానలు లేవు కరీఫ్ పంటలు వేయటానికి అవకాశం లేక పోయింది. ఫలితం అసలు పంటలు లేవు.

కరువు రావడంతో తినడానికి తిండి, చిన్నచిన్న అవసరాలకు డబ్బు, పశువులకు మేత కరువై పోయినై. తమ అవసరాలను తీర్చుకోవడానికి చాలామంది పశువులను అమ్ముకొన్నారు. అప్పు తీర్చడానికి కొందరుతిండిగింజల కొనుగోలుకై మరికొందరు పశువులను అమ్మేసారు, అమ్మేవాళ్ళు ఎక్కువై పశువుల ధరలు సగానికి పడిపోయాయి.

అన్ని గ్రామాల్లోను శరీరంలో సత్తువ కలిగినమగవాళ్ళంతా ఉద్యోగాల వేటలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళారు. స్వతహాగా ఆదివాసులు తమప్రాంతాలను వదలి సుదూర ప్రాంతాలకు వెళ్ళే అలవాటు లేదు. ఎక్కువగా వాళ్ళు "తెలుగుమాట్లాడే ప్రజలుండే" ప్రాంతాలకు వెళ్ళారు.

(ఆదివాసులకు తమదంటూ భాష ఉన్నది). అంటే జన్నారం,లక్షెట్టిపేట, నిర్మల్ వంటి ప్రదేశాలకు పంటకోతలకు, ఇతరపొలంపనులు చేయడానికి వెళ్ళారు. లక్షెట్టిపేట, నిర్మల్, జన్నారం ప్రాంతాల్లో కొండుకాలువ ద్వారా సాగవుతుంది. అయితే చాలామంది ఏ పనీ దొరకక వెనుకకు వచ్చారు. మరికొందరు దొరికిన కొద్దిపాటి డబ్బుతో కొంతకాలం తిండి సమకూర్చుకోగలిగారు.

ప్రభుత్వం కరువు నివారణకు ఏ పనులు చేపట్టలేదు.

రొటీన్‌గా చేపట్టే పనులవలన కొద్దిమందికి మాత్రమే పని లభించింది.

ఈ పరిస్థితుల్లో గిరిజనులు కాయలూ, పండ్లూ దుంపలు తిని బతికారు. ఇప్ప పువ్వే ముఖ్యమైనఆహారం. ఇదికాక 'మాటి'గడ్డలు, 'సన్నెగడ్డలు' ఇతర గింజలు తింటారు. ఇందులో సన్నెగడ్డచాలా విషపూరితమైంది. విషంపోవాలంటే దీన్ని ఆరుసార్లు ఉడక బెట్టాలి. అయితే దట్టంగా అడవులున్న చోటే ఇవి దొరుకుతాయి మిగతా ప్రాంతాల్లో ఇప్పపువ్వే మాత్రం దొరుకుతుంది. మేనెలలో తునికాకు సేకరించగా వచ్చిన డబ్బుతో తిండిధాన్యం కొనుక్కో గలిగారు. ఇక జూన్ నెలలో ఏ పనులూలేవు. వర్షం పొలం పనులు మొదలవు తాయని ఎక్కడికీ తరలివెళ్ళ లేదు. అందుకే చాలామంది పస్తుంటున్నారు.

ఇప్పుడు వానలు పడినా మరో నాలుగైదు నెలలు దాటితే గాని పంటచేతికి రాదు. కానీ అప్పటి వరకు బతకడమెట్లా? ఇప్పుడు వానలు పడినా దున్నటానికి ఎడ్లులేవు, విత్తనాలు లేవు. చాలా మంది 500-600 రూపాయలకు ఎడ్లను కిరాయికి తెచ్చు కొంటున్నారు. ఇవన్నీ ఆదివాసులదగ్గర తక్కువధరకు షావుకార్లు కొన్నవే. ఆరునెలల తర్వాత ఎడ్లు వాపసు ఇవ్వాలి. ఇంటిపై రేకులు అమ్మి విత్తనాలు కొన్న వాళ్ళున్నారు. కొందరు పశువులను ఏదో ధరకు అమ్మి విత్తనాలు తెస్తున్నారు. ఎందుకంటే ఎడ్లను కిరాయికి తెచ్చుకోవచ్చు. కానీ విత్తనాలు కొనటానికి అప్పు ఇచ్చేనాధుడు లేడు. గత సంవత్సరం కరువుచూసి ఇప్పుడు అప్పు ఇవ్వడానికి షావుకార్లు కూడా సిద్ధంగా లేరు.

ఈ సన్నివేశంలో షావుకార్లపై కోపంపెరిగి కొన్నిచోట్ల ఆదివాసులు షావుకార్లపై దాడి చేసింది. నేపద్యం తెలిసినా ప్రభుత్వం ఆదివాసులపై దాడి చేయటానికి పూనుకొన్నది. లొద్దిగూడెం అనే గ్రామంలో షావుకార్లపై జరిగిన దాడికి ప్రతీకారంగా ఎర్ర బంద, కెరెగూడెం, టోకిగూడెం, దాంపూర్, నాగుపాడ, మంగి, జాముల్‌ధరి, తాడిగూడ గ్రామాలపై పోలీసులు మే నెల 14వతేదీ నాడు దాడి చేసి ఆదివాసులను విచక్షణా రహితంగా కొట్టి 90 మందిని అరెస్టు చేసారు. మరో 76మందికై గాలిస్తున్నారు. వీరందరిపై టెర్రరిస్టు చట్టం కింద కేసుపెట్టారు. ఈ గ్రామాల్లో ఆదివాసులకు టాడా పరిచయమైంది. ఇది ఎంత క్రూరమైన చట్టమో వాళ్ళకు తెలుసు, తండ్రిలేడని ఏడ్చే పిల్లలు, కొడుకులకై విలపించే తల్లులు, అరెస్టయిన భర్తపై బెంగతో బాధపడుతున్న స్త్రీలతో ఈ గ్రామాలను చూసిన ఏ మనిషికైనా కళ్ళ నీళ్ళు రాక మానవు. జీపు చప్పుడైతే మగవాళ్ళంతా అడవుల్లోకి పారిపోతున్నారు.

ఇంతటి దారుణమైన పరిస్థితిల్లో యుద్ధభూమిలో ఆయుధ శకటాలు తిరిగినట్టు పోలీసు జీపులు తిరుగుతున్నాయి కాని సహాయాన్ని అందించే మరో సర్కారు యంత్రాంగమేదీ కన్పించలేదు. కరువు పరిస్థితిపై స్థానిక అధికారులకు అవగాహన ఉన్నది. సహాయం చేయాలని తపన ఉన్నది. కానీ ప్రభుత్వ అండదండ లేదు. దాదాపు మూడు నెలల క్రితమే ప్రభుత్వం ఆదిలాబాద్‌ను కరువు ప్రాంతంగా గుర్తించింది. అయితే 43.41 కోట్ల రూపాయలు కరువు సహాయానికి అవసరం కాగా ప్రభుత్వం 49 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఆదివాసులుండే పర్వత ప్రాంతాల్లోనే కరువు నివారణ చర్యలకు 19కోట్ల రూపాయలు కావాలి ప్రభుత్వ సహాయం వలన కరువుకు గురైన 4లక్షల సన్నకారు రైతుల, రైతు కూలీల కుటుంబాలకు సగటున 12 రూపాయలు వస్తుంది. దీని వలన వచ్చే లాభమేమీ లేదు. ఇప్పుడు ప్రభుత్వం చేయగల

(10వ పేజీ తరువాయి)

కృషిచేసిన వక్తలను పిలిపించి హైదరాబాద్‌లో రెండు రోజుల పౌరహక్కుల సదస్సు నిర్వహించాము. కార్యకర్తలలో పౌర హక్కుల అవగాహన పెంపొందించడానికి రాష్ట్రస్థాయిలో అనంతపురంలో, ఆయాజిల్లాలకు పరిమితమయి విశాఖపట్నంలోనూ ఒంగోలులోనూ, శ్రీకాకుళంలోనూ అధ్యయన తరగతులు నిర్వహించాము. కృష్ణాజిల్లాశాఖ నందిగామ, ఉయ్యూరువంటి తాలూకా కేంద్రాలలోనూ అధ్యయన తరగతులు నిర్వహించింది. ఈ కృషిని మరింత ముందుకు తీసుకుపోవడానికి సుశిక్షితులయిన కార్యకర్తలను తయారు చేసుకోవడం, అన్ని జిల్లాలలోనూ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవడం అవసరం. దానిని గురించి ఈ ప్రతినిధుల సభ చర్చించి రాష్ట్ర కార్యవర్గానికి సలహాలు సూచనలు ఇస్తుందని ఆశిస్తాము.

(11వ పేజీ తరువాయి)

యిచ్చే అధికరణం 23కి ఏదీ మినహాయింపు కాదనీ, 'రాజ్యాధికార నిర్వహణ'లో భాగంగా చేసే విధులమీద దావాలు చెల్లవని చెప్పే అధికరణం 300(1) కూడ మినహాయింపు కాజాలదనీ స్పష్టంగా వాదించింది.

నిజానికి, ప్రభుత్వ అధికార్ల చర్యలకు ప్రభుత్వం ఏ మేరకు బాధ్యత వహించాలన్న విషయాన్ని భారత రాజ్యాంగ కర్తలు దాటవేసారు. అధికరణం 300(1) ఏమంటుందంటే 'ఈ విషయంలో ఏదయినా (కొత్త) చట్టం జారీ అయ్యేదాకా రాజ్యాంగం రాకముందున్న పరిస్థితే కొనసాగుతుంది' అంటుంది. ఆ పరిస్థితి ఏమిటని భారతప్రభుత్వచట్టం (1935)ను పరిశీలిస్తే ఆచట్టం కూడా 'గత పరిస్థితే కొనసాగుతుంది' అంటుంది. ఇట్లా వెనక్కిపోతే మనకు అర్థం అయ్యేది ఏమిటంటే, తూర్పు ఇండియా కంపెనీ ఈదేశంలో ఆధిపత్యంనెలకొల్పిన తరువాత కంపెనీ అధికార్ల దుశ్చర్యలకు కంపెనీ ఏమాత్రంబాధ్యతవహించిందో ఆబాధ్యత స్వతంత్రభారతప్రభుత్వంతనఅధికారులదుశ్చర్యల పట్లవహిస్తుంది. ఇది అధికరణం 300 (1)సారాంశం. ఈవిషయాన్నిసుప్రీంకోర్టు గుర్తించి,ఇప్పటికయినాఒకకొత్తశాసనంరూపొందించకపోవడంశోచనీయం అనిబాధవెలిబుచ్చింది.అయితే జస్టిస్‌జీవన్‌రెడ్డి భాస్కరరావులు అంతటితో ఆగకుండ, అధికరణం 21కి ఏమినహాయింపులూ లేవు కాబట్టి 300(1) కూడ దానికి మినహాయింపు కాజాలదని వాదించి, చల్లా చిన్నప్పరెడ్డి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు ఇచ్చారు.

ఈ తీర్పును ఉపయోగించుకొని లాకప్పుమరణాల బాధితులంతా నష్టపరిహారం కోరడం మొదలు పెడితే ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో వున్న ప్రభుత్వానికి మరింత తలభారం అవుతుందని తమకు తెలిసినప్పటికీ చట్టబద్ధపాలన పెంపొందాలంటే ఇది అవసరం అని తాము భావిస్తున్నామని న్యాయమూర్తులన్నారు. ప్రభుత్వానికి తలభారం పెంచవలసిన బాధ్యత మనందరిమీదా వుంది.

సహాయం ఒక్కటే. అదేమిటంటే తిండి గింజలను ఉచితంగా ఇవ్వాలి. పోలీసు యంత్రాంగంపై వెచ్చించే ఖర్చులో కొంతైనా ఇందుకు మళ్ళిస్తే ఎంతో ప్రయోజన ముండేది.

ఈ సన్నివేశంలో కిలో బియ్యం రెండు రూపాయలకు సరఫరా చేసే పథకం శుద్దదండగ. అంగట్లో ఆ బియ్యమూ సక్రమంగారావు అవి వచ్చినా ఆదివాసుల వద్ద కొనటానికి డబ్బులేవు, డబ్బులున్నా చాలామందికి కార్డులూ లేవు.

కనీసం ఆదివాసులు సంఘటితమయ్యే అవకాశమున్నా తమ డిమాండ్లను సాధించుకొనే వారేమో! కానీ ప్రభుత్వం అన్ని హక్కులను అణచి వేసింది. సంఘటితమయ్యే అవకాశం లేకుండా చేస్తున్నది.

## రాజమండ్రి:

# 'గౌతమి టైంస్' ఎడిటర్‌పైన ఎఎస్‌పి రాజీవ్ త్రివేదీ ప్రతీకారం

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి ఎఎస్‌పిగా పనిచేస్తున్న రాజీవ్ త్రివేదిగారి ఉన్మత్త ప్రవర్తన గురించి పత్రికలలో చాలా వార్తలు వస్తూవున్నాయి. ప్రస్తుతం ఆయవగారి చర్యలమీద న్యాయ విచారణ కూడ జరుగుతోంది. అతని అసహ్యమయిన ప్రవృత్తికి సమగ్రంగా అద్దంపట్టే ఉదంతం ఒకటి ఇక్కడ వివరిస్తున్నాం.

'గౌతమి టైంస్' సంపాదకుడయిన దిగవల్లి శివరాం కుమార్ తూర్పుగోదావరిజిల్లా ఎస్‌పి అయిన డాక్టర్ నాయక్‌గారి పరిపాలనా విధానాన్ని గట్టిగా వ్యతిరేకించినందుకు అతన్ని ఒకదాని తరువాత ఒకటి 4 క్రిమినల్ కేసులలో ఇరికించి, పత్రిక ప్రతులనూ ఇతర సామగ్రినీ జప్తు చేసుకున్న సంగతి, 'ఎన్‌కౌంటర్' చేస్తామని బెదిరించిన సంగతి, 'స్వేచ్ఛ' పాఠకులకు తెలుసును. 'గౌతమి టైంస్' ప్రచురించడం మానేయాలనీ, జర్నలిస్టు వృత్తిని వదులుకొని శివరాంకుమార్ జిల్లా వదిలిపెట్టి వెళ్ళిపోవాలనీ ఎస్‌పి నాయక్ అతనిని ఆదేశించాడు.

శివరాంకుమార్ ఈ బెదిరింపులకు వెరవకుండ పత్రిక ప్రచురణ కొనసాగించడమేకాక, తనను అక్రమంగా కేసులలో ఇరికించి, అక్రమ నిర్బంధంలో వుంచి, దూషించి, బెదిరించినందుకు, పత్రిక ప్రతులను ఇతర సామగ్రినీ దొంగిలించినందుకూ, ఎస్‌పిమీద, ఇతర పోలీసు సిబ్బందిమీద ప్రైవేట్ కంప్లయింట్ దాఖలు చేసాడు.

ఈ సాహసానికి అతనిమీద పోలీసులు ప్రతీకారం తీర్చుకున్న వైనాన్ని, శివరాంకుమార్ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు పంపిన ఈ ఫిర్యాదులో చూడండి:

"విజయవాడ శాసన సభ్యుడు శ్రీ వంగవీటి మోహన రంగారావు హత్యానంతరం రాజమండ్రిలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉన్నా కర్ఫ్యూ విధించడం జరిగింది.

1988 డిశెంబర్ 27వ తేదీ ఉదయం ప్రెస్‌క్లబ్ అధ్యక్ష-కార్యదర్శులు పత్రికా విలేఖరులకు కర్ఫ్యూపాస్‌ల నిమిత్తం ఒక లిస్టురాసి జిల్లా యస్.పి. డాక్టర్ డి. టి. నాయక్ వద్దకు తీసుకొని వెళ్ళగా ఆ లిస్టులోని నా పేరు కొట్టివేసి మిగిలిన వారందరకూ కర్ఫ్యూపాస్‌లు మంజూరుచేయడం జరిగింది. ఈ విషయాన్ని నేను స్థానిక దినపత్రిక సమాచారమ్ సంపాదకుడు శ్రీ గంధం నాగ సుబ్రహ్మణ్యం సబ్-కలెక్టర్ శ్రీమతి పుష్పా సుబ్రహ్మణ్యంను కలిసి ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.

కర్ఫ్యూపాస్ లేకుండానే మిగిలిన పత్రికా విలేఖరులతో కలిసి తిరుగుతూ వార్తలు సేకరించి 27, 28, 29 (డిశెంబర్) తేదీలలో పత్రికను ప్రచురించడం జరిగింది.

29వ తేదీ ఉదయం వార్తలు సేకరించి తిరిగివస్తున్న పత్రికా విలేకరులపై కొంతమంది స్పెషల్ పోలీసులు పాస్‌లు ఉన్న విలేఖరులు ముందు తమ పాస్‌లు చూపిస్తున్నా ఆగకుండా పాశవికంగా లాఠీఛార్జి చేసి విలేఖరులను తరిమివేసి నన్ను టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఉంచడం జరిగింది. లాకప్‌లో ఉండగా డ్యూటీలో ఉన్న సెంట్రీ కానిస్టేబుల్ లాకప్ తెరువగా కొంతమంది మఫ్టీ పోలీసులు నన్ను బయటకు లాగి దారుణంగా కొట్టారు.

తరువాత రాత్రి 9 గంటలకు యస్.ఐ. వచ్చి నా వంటి బట్టలు విప్పి అండర్‌వేర్‌లో నన్ను లాకప్‌లో పెట్టించడం తరువాత కొద్ది నిముషాలకు ఇద్దరు కొజ్జావాళ్ళను తీసుకొనివచ్చి, నేనున్న లాకప్‌లో వేయించడం జరిగింది.

రాత్రి 9-30 గంటలకు రాజమండ్రి ఎ.ఎస్.పి రాజీవ్ త్రివేది, వన్‌టౌన్ ఎస్.ఐ. గోవింద నర్సింహులు, వన్‌టౌన్ ఎ.ఎస్.ఐ. గోరీ మొదలయినవారు వచ్చారు. వన్‌టౌన్ ఎస్.ఐ. చేతిలో ఒక ఫ్లాష్ కెమెరా ఉంది. ఎ.ఎస్.పి. లాకప్ తెరిపించి నన్ను జుట్టుపట్టుకుని బయటకు లాగి నా వంటిమీదున్న Underware కూడా ఇప్పించి నగ్నంగా ఉంచి నన్ను సుమారు ఒక గంటసేపు దారుణంగా కొట్టి తరువాత నగ్నంగా నా ఫొటోలు తీయించడం జరిగింది.

స్టేషన్‌లో ఉన్న సుమారు 55 మందికి పైగా ఉన్న కానిస్టేబుల్స్‌ను, ఎ.ఎస్.పి. నా తలపై బూటుకాళ్ళతో తన్నమని ఆదేశించాడు. అనంతరం నా తలపై తన కాలు ఉంచి 'గౌతమి టైమ్స్' పత్రిక అప్పుడు తన కాళ్ళక్రింద ఉందని పెద్దగా నవ్వాడు.

తరువాత లాకప్‌లో ఉన్న కొజ్జావాళ్ళను కూడా బయటకు తీసి వాళ్ళను కూడా బట్టలు విప్పివేయమని ఎ.ఎస్.పి., వన్‌టౌన్ ఎస్.ఐ.లు ఆదేశించారు. నగ్నంగా తయారైన ఇద్దరు కొజ్జావాళ్ళతో నన్ను దారుణంగా అసభ్యకరమైన రీతిలో సుమారు 40కి పైగా ఫొటోలు వన్‌టౌన్ ఎస్.ఐ. గోవిందనర్సింహులు తీసారు.

ఎ.ఎస్.పి. త్రివేదీ దెబ్బలు భరించలేక దాహంవేసి నేను మంచినీళ్ళు అడిగితే ఎ. ఎస్. పి. కొజ్జావాళ్ళచేత నా నోట్లో మూత్రం పోయించడానికి విఫల యత్నం చేశారు. ఆ ప్రయత్నం నుండి నేను తప్పించుకొన్నందుకు నన్ను దారుణంగా కొట్టగా నేను స్పృహతప్పి పడిపోయాను.

స్పృహ వచ్చిన అనంతరం నన్ను టూటౌన్ పోలీస్ స్టేషన్ బయటకు తీసుకొనివచ్చి నగ్నంగా రోడ్డుమీద (రాత్రి 2-45 గంటలకు) పరుగులు పెట్టించారు.